01ATP01F_01ATP01F.qxd 01-09-2024 PM 10:47 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 02 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

# టిడిపి అధికారంలోకి రావడానికి బెంగళూరు ఫోరమ్ కృషి అభినందనీయం



బెంగళూరు కేంద్రంగా కర్నాటక టిడిపి ఫోరం సమావేశంలో ప్రసంగిస్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

**కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికల సమయంలో బెంగళూరు టిటిపి ఫోరం అందించిన సేవలు, చేసిన కృషి అభినందనీయమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు.

అదివారం బెంగళూరు నగరంలోని కెఆర్‌పురం ఎంటిబి కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన బెంగళూరు టిడిపి ఫోరం 11వ వార్షికోత్సవ నవశకం కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి సవితమ్మతో పాటు ఎమ్మెల్యే సురేంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రసంగిస్తూ ఎన్నికల సమయంలో బెంగళూరు టిడిపి ఫోరం రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గాన్ని సందర్శించి ప్రజలను, ఓటర్లను ప్రభావితం చేసి,వైఎస్‌అర్ కాంగ్రెస్ పార్టీ విధానాలను కూడా ప్రజల్లోకి తీసుకెళ్లి టిడిపి పట్ల ప్రజలను అకర్షితులు చేయడంలో ఎంతో కృషి చేసారన్నారు. ప్రజల అకాంక్షల మేరకు తెలుగుదేశం కూటమి ప్రభుత్వం బాధ్యతతో పనిచేసి, ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్ర ప్రగతికి బాటలు వేసేలా తమవంతుగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా సినీ రంగంలో 50 వసంతాలు పూర్తీ చేసుకున్న నందమూరి బాలకృష్ణ సినీ స్వర్ణోత్సవ పోస్టర్‌ను విడుదల చేసారు.

# యుద్ధం వద్దు శాంతి కావాలి

**- పాలస్తీన ప్రజలపై అమెరికా దేశం ప్రోత్సాహంతో ఇజ్రాయిల్ దేశం చేస్తున్న మారణకాండ ఆపాలి**

**- అమెరికా నాటో దేశాల సామ్రాజవాదం నశించాలి**



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**అనంతపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో**

అనంతపురంలో సిఐటియు, ఐద్వా, డివైఎఫ్ఐ, ఎ స్ఎఫ్ఐ, పిఎన్ఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో క్యాండిల్ పట్టుకుని నిరసన ర్యాలీని లలిత కళా పరిషత్ నుంచి క్లాక్ టవర్ గాంధీ విగ్రహంవరకు కొనసాగించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్రకుమార్ ఐద్వారా రాష్ట్ర కోశాధికారి సావిత్రిలు మాట్లాడుతూ.. పాలస్తీనాలో, ఉక్రెయిన్‌లో యుద్ధాలను అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్య వాదం ప్రోత్సహిస్తూ ఇజ్రాయిల్ దేశానికి అమెరికా ఆయుధాలను సరఫరా చేసి ఇప్పటికి 40 వేల మందికిపైగా పాలస్తీనా పౌరుల ప్రాణాలను బలిగొన్నారు. మరొపక్క యుద్ధ విరమణకు తాము ప్రయత్నాలు చేస్తున్నట్టు నాటకం ఆడుతోంది. ఈ నాటకంలో మోడీ ప్రభుత్వం కూడా భాగస్వామిగా చేరింది.

**అమెరికా, నాటో దేశాల సామ్రాజ్య వాదం నశించాలని నినాదాలు**

వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (డబ్ల్యూఎఫ్‌టియు) ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో సామ్రాజ్యవాద వ్యతిరేక ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, సిఐటియు జిల్లాప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ.. ప్రపంచ శాంతికి అమెరికా, నాటో దేశాల సామ్రాజ్య వాదం విఘాతం క లిగిస్తుందన్నారు. మూడవ ప్రపంచ దేశాలలో నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయని, ముడి సరుకు రవాణాకు అంతరాయం కలగడంతో పరిశ్రమలు నడవక నిరుద్యోగం పెరుగుతోందని, మ ఒత్తంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు సంక్షోభంలోకి నెట్టబడుతున్నాయని విమర్శించారు. బిజెపి మతోన్మాద పార్టీ అధికారంలోకి రాగానే భారత అలీన విదేశాంగ విధానానికి తిలోదకాలు ఇచ్చి గాజా ప్రజలపై జరిగే య ఉద్దంలో ఇజ్రాయెల్ సైన్యానికి ఆయుధాలు సరఫరా చేసి దేశ ప్రతిష్టను మంటగలుపుతుందన్నారు. ఇందు కోసమే భారత డిఫెన్స్ సెక్టార్‌ని ప్రైవేటీకరణ చేసిందని గుర్తు చేశారు. అమెరికా, నాటో దేశశాలు సిరియా, లిబియా, ఇరాక్ వంటి అనేక దేశాల్లో అంతర్యుద్దాలను సమర్థిస్తూ ఆయుధాలు అందిస్తుందన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాదులు చేతుల్లో పేలే ప్రతి తూటా మేడ్ ఇన్ అమెరికా నుంచి వస్తోందని గుర్తు చేశారు. మానవత్వం లేని అమెరికా చర్యలను కార్మిక వర్గం వ్యతిరేకించాలి. మాజీ సోషలిస్టు దేశంగా మారిన రష్యా ఇప్పటికీ అమెరికన్ సామ్రాజ్యవాద ఎత్తుగడలను వ్యతిరేకిస్తోంది. చైనా, రష్యాలు ఒకరికొకరు తోడుగా ఉండటం అమెరికాకు గిట్టలేదు. అమెరికన్ సామ్రాజ్య వాదం అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రధాన శత్రువుగా మారింది.



ఈ పన్నాగాలను కార్మిక వర్గం వ్యతిరేకించాలి. యుద్ధాలు వద్దు శాంతి కావాలని నేడు వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యునియయన్‌లు ప్రపంచ వ్యాప్తంగా సెప్టెంబర్ 1న యుద్దాలు వద్దు శాంతి కావాలి కోరినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షురాలు నాగమణి, జిల్లా కోశాధికారి గోపాల్, రాజమోహన్, రామాంజినేయులు వెంకట్ నారాయణ, రామ్‌రెడ్డి, బాలరంగయ్య, మెడికల్ రిప్స్ యనియన్ సురేంద్ర, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్, జిల్లా కార్యదర్శి మధు, ప్రజానాట్య మండలి నగర అధ్యక్ష, కార్యదర్శిలు పుల్లన్న, లక్ష్మినారాయణ, అంబులెన్స్ డ్రైవర్ యూనియన్ జిలాన్, రమేష్ ఐద్వా నగర కార్యదర్శి చంద్రిక, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్, సిద్దూ బీమేష్, మున్సిపల్ యూనియన్ నాయకులు ఏటిఎం నాగరాజు, ఆదినారాయణ, ఎర్రిస్వామి, తిరుమలేష్, లక్ష్మినరసమ్మ, డివైఎఫ్ఐ బాలకృష్ణ, నూరుల్లా, కెవిపిఎస్ వెంకటేష్, అక్కుపల్ప తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం విజయంకై బెంగళూరు
# టిడిపి ఫోరం పోరాటం అనిర్వచనీయం



నవశకం సభలో ప్రసంగిస్తున్న మంత్ర సవిత...



నవశకం సభలో పాల్గొన్న టిడిపి అభిమానులు...

**పెనుకొండ, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికై బెంగళూరు టిడిపి ఫోరం చేసిన పోరాటం అనిర్వచనీయమని రాష్ట్ర బిసి సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్. సవిత అన్నారు. ఆదివారం బెంగళూరు టిడిపి ఫోరం ఆధ్వర్యంలో బెంగళూరులో జరిగిన నవశకం మంచి రోజులు వచ్చాయి కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల్లో బీసీ బిడ్డయిన తన గెలుపుకై బెంగళూరు టిడిపి ఫోరం సభ్యులు ఎంతో కృషి చేశారన్నారు. స్వచ్చందంగా మీరంతా నా ఎన్నికల్లో పనిచేసినందుకు ధన్యవాధాలు తెలియజేస్తున్నానన్నారు. దోచుకోవడం, దాచుకోవడమే లక్ష్యంగా జగన్ పాలించాడన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు వేసి వేధించారన్నారు. జగన్ పాలనలో ప్రజలు సైతం భయం భయంతో కాలం గడిపారన్నారు. మద్యం, మైనింగ్, భూకబ్జాలు, దందాలు చేశారన్నారు. ప్రజల ఆస్తులను సైతం కొట్టేయడానికి చీకటి చట్టం ల్యాండ్ టైటిల్ యాక్టు చట్టం తీసుకొచ్చారని, రాక్షస పాలనను భరించలేక ప్రజంతా మూకుమ్మడిగా చంద్రబాబుకు ఓటేసి గెలిపించుకున్నారన్నారు. పేదోడికి మూడు పూటలా కడుపు నింపడానికి అన్నా క్యాంటాన్లను చంద్రబాబు ప్రారంభించారన్నారు. రాష్ట్రంలో చేనేత పరిశ్రమను జగన్‌రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశాడని, 2014లో నేతన్నలకు చంద్రబాబు అమలు చేసిన పథకాలన్నింటిని రద్దు చేశాడన్నారు. ఇప్పుడు మళ్లీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తదనంతరం చేనేతకు మళ్లీ మంచి రోజులు వచ్చాయన్నారు. వారినిక ఒక్క సారైనా ప్రజలంతా చేనేత వస్త్రాలు ధరించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గురజాల జగన్‌మోహన్, అలిమినేని సురేంద్రబాబు, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి, రామ్‌గోపాల్‌రెడ్డి, కంచర్ల శ్రీకాంత్, టిడిపి నాయకులు డాక్టర్ సురేశ్, రవి రామ్మోహన్‌చౌదరి, బి.గోపాల్, బెంగళూరు టిడిపి ఫోరం సభ్యులు మరియు చెన్నై టిడిపి ఫోరం సభ్యులు పాల్గొన్నారు.

# దులీప్ ట్రోఫీలో పాల్గొనే క్రికెట్ ఆటగాళ్ల భద్రతపై జిల్లా ఎస్పీ సమీక్ష

**- బస చేసే ప్రాంతాలు, ఆర్డిటి మైదానానికి వెళ్లొచ్చే ర హదారులు, ఆర్డిటి మైదానంలలో పర్యటించిన ఎస్పీ**

**- ఎలాంటి భద్రతాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ**





భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎస్పీ పి.జగదీష్ ఇతర అధికారులు

**అనంతపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో**

ఈ నెల 5 నుంచి 22వ తేది వరకు అనంతపురం ఆర్డిటి మైదా నంలో జరిగే దులీప్ ట్రోఫీలో పాల్గొనేందుకు విచ్చేస్తున్న భారత క్రికెట్ ఆటగాళ్ల భద్రతపై జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదివారం సమీక్షిం చారు. క్రికెట్ ఆటగాళ్లు అనంతపురంలో బస చేస్తున్న మాసినేని, అలెగా ండర్ లాడ్జిలలో కేటాయించిన గదులను పరిశీలించారు. భద్ర తాపరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో పోలీసు అధికారు లకు దిశ నిర్దేశం చేశారు. అనంతరం భారత క్రికెట్ ఆటగాళ్లు స్థానిక ఆర్డి టి మైదానానికి వెళ్లొచ్చే రూట్లలో ఎస్పీ పర్యటించి పలు సూచనలు చేశారు. ఆర్డిటి మైదానంలో ఎఆలంటి చర్యలు చేపట్టాలో పోలీసు అధికారులకు వివరించారు. డ్రెస్సి ంగ్ రూమ్‌లు, పార్కింగ్ ప్రదేశా లు, ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్లు, గ్యాలరీలు, పార్కింగ్ స్థలాలు, తదితర ప్రదేశాలను నిశితంగా పరిశ్రలిం చారు. అదే విధంగా.. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా వాహనాల రాకపోకలు సాఫీగా జరిగేలా సూచనలు చేశారు. జిల్లా ఎస్పీతో పాటు అనంతపురం రూరల్ డిఎస్పీ బి.శివారెడ్డి, ఏఆర్ డిఎస్పీ మునిరాజ, వన్ టౌన్ సిఐ రాజేంద్రనాథ్ యాదవ్, టూ టౌన్ సిఐ శ్రీకాంత్, రాప్తాడు సిఐ శ్రీహర్ష, ఆర్ఐకె.రాముడు, వన్ టౌన్ ఎస్సై రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అవిశ్రాంతంగా జిల్లా కలెక్టర్ మానిటరింగ్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

**- సహాయక చర్యలు చేపట్టేందుకు, పంట నష్టాలు అంచనా వేసేందుకు క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించాలి**

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్**



హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

భారీ వర్షాలు కురిసే అవకాశం వున్న నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు తలెత్తకుండా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ అవిశ్రాంతంగా మానిటరింగ్ చేస్తున్నారు. శనివారం అర్ధరాత్రి వరకు జిల్లా, డివిజన్, మండల, క్షేత్రస్థాయి అధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పలు దఫాలుగా టెలీకాన్ఫరెన్స్‌లను జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఎంపిడిఒలు, తహశీల్దార్లు, వివిధ శాఖల మండల, క్షేత్రస్థాయి అధికారులు, మండల ప్రత్యేక అధికారులు ఆయా హెడ్‌క్వార్టర్స్ వుండేలా ఆదేశాలు జారీ చేశారు. రాత్రంతా భారీ వర్షాలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అధికారుల ద్వారా క్షేత్రస్థాయిలో తెలియచేస్తూ ఎలాంటి విపత్కర పరిస్థితులు సంభవించకుండా అప్రమత్తత చర్యలు తీసుకోవడం జరిగింది. ఆదివారం రోజు తెల్లవారుజాము నుండే జిల్లా కలెక్టర్ మానిటర్ చేస్తూ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాల ప్రభావం, పంట నష్టాలు, పాడి పశువుల నష్టం, విద్యుత్, హౌసింగ్, సంక్షేమశాఖల హాస్టళ్లలో ఇతర అన్ని శాఖల పరిధిలో క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించారు. రిజర్వాయర్లు, కాలువలు, వంకల్లో నీటి మట్టం పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులు జిల్లా వ్యాప్తంగా పర్యటనలు చేస్తూ అన్ని రకాల వివరాలను ఆరా తీసి నివేదికలు పంపించడం జరుగుతోంది. వర్షాల సమాచారం ఆటోలు, మైకేల ద్వారా పట్టణ ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వర్షం తగ్గుముఖం పట్టేవరకు, పరిస్థితులు అదుపులోకి వచ్చేవరకు అధికారులు అప్రమత్తంగా వుండాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పంట నష్టాలు, హౌసింగ్, విద్యుత్, రహదారులకు సంబంధించి నష్టం వివరాలు, ఇతర శాఖల పరిధిలో జరిగిన నష్టం గురించి సమాచారాన్ని పూర్తి నివేదికలు ఎప్పటికప్పుడు అందచేయాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# రోడ్లపై వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడండి

**-పంటనష్ట వివరాలు అందించాలి**

**-కంట్రోల్ రూమ్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోండి**

**-జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్**

**శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలో ఎక్కడా కూడా రహదారులపై వర్షపునీరు నిల్వకుండా కుండా సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది చూసుకోవాలని జిల్లాకలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదేశించారు. ఆదివారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు కలెక్టర్ దిశనిర్దేశాలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ, కర్ణాటకలోని పామిడి, తుమకూరు, బళ్ళారి ప్రాంతాలోల అధిక వర్షాలు కురిసినట్లు, జిఆల్లలో రోళ్ళ, రొద్దం, లేపాక్షి, చిలమత్తూరు, మడకశిర ప్రాంతాలలో అధిక వర్షాలు పడ్డాయని నివేదికలు అందుతున్నాయన్నారు. పంచాయతీరాజ్‌శాఖ అధకిఆరులు ఇఓఆర్‌డి, ఎంపిడిఓలు తాగునీటి పైప్‌లైన్‌లు లీకేజీ కాఉకండా చూడాలని, వైద్యాధికారులు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని, అతిసార ప్రబలకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేయాలని, డిఎంహెచ్ఓ ప్రతి గ్రామంలో టామ్‌టామ్‌వేయాలని, మున్సిపల్ కమీషనర్ ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్, మలాథియాన్ స్ప్రే చేయాలని, జిల్లా, డివిజన్, మండల, క్షేత్రస్థాయి అధికారులను జిల్లా కలక్టర్ ఆదేశించారు. పంట నష్టాలు, హౌసింగ్, విద్యుత్, రహదారులకు సంబంధించి నష్టం వివరాలను,ఇ తర శాఖల పరిధిలో జరిగే నష్టం గురించి సమాచారాన్ని పూర్తీ నివేదికలతో ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో డివిజన్, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలకు ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయా శాఖలకు సంబంధించిన హెచ్ఓడిలకు 21 కాలమ్స్ పూర్తీ చేసిన నివేదికలు అందజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటుచేసిన కామాండ్ కంట్రోల్ రూమ్‌ను 08555-292432ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్

## నేడు అన్ని విద్యాసంస్థలకు సెలవు

సోమవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. వాతావరణ శాఖ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల, కళాశాలలకు సెలవుదినంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఏ ఒక్క ప్రైవేటు పాఠశాల కూడా నిర్వహించరాదని, విధిగా సెలవు అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**- విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించిన ఎమ్మెల్యే రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి**



సభలో అతిరథ మహారథులు పాల్గొన్న దృశ్యం, సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి, ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల



విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

**మడకశిర టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణ మండపం ఆవరణంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంగరంగ వైభవంగా శ్రీకృష్ణాష్టామి వేడుకలు జరుపుకున్నారు. వాల్మీకి సర్కిల్ నుంచి యాదవ, కళ్యాణ మండపం వరకు ర్యాలీగా యాదవ కులస్తులు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, సిడబ్ల్యూసి మెంబర్ రఘువీరారెడ్డి మాట్లాడుతూ.. దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లిన యాదవులను యాదవులుగానే పిలుస్తారని వారు తెలిపారు. శ్రీకృష్ణుని వంశంలో జన్మించిన యాదవులుగా అభివర్ణించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



02ATP01_02ATP01.qxd 01-09-2024 PM 10:30 Page 1



# గంజాయి విక్రేతలు అరెస్ట్

- ఇద్దరు దోపిడి దొంగలు కూడా



అరెస్ట్ వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి

హిందూపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

హిందూపురం పోలీసుస్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న కేసుతో పాటు దారి దోపిడికి పాల్పడిన వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. స్థానిక అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం మధ్యాహ్నం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. హిందూపురం డిఎస్పి మహేష్, సిఐ ఆంజనేయులు వెల్లడించిన వివరాల మేరకు హిందూపురం మండలంలోని గోళ్లాపురం ఇండస్ట్రియల్ ఏరియాలో కిరికెర, బసవనపల్లిలో నివసిస్తున్న జోగేంద్ర ప్రసాద్, పట్టణంలోని ఆర్‌పిజిటి కాలనీకి చెందిన షేక్‌వసీం గంజాయి రవాణా చేస్తుండగా పట్టుబడ్డారు. వీరి నుండి 1200 గ్రాముల గంజాయిని, రెండు మొబైల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. అదేవిధంగా ఇదే ఇండ్రస్టియల్ ఏరియాలో ఈ నెల 23న దారిదోపిడీకి పాల్పడిన ఇద్దరిని అరెస్ట్ చేశారు. నిందితులు పట్టణంలోని కోట ప్రాంతానికి చెందిన మహమ్మద్‌ముజాహిద్, షేక్‌అబూబకర్‌లు సుజాత ఫ్యాక్టరీ వద్ద ఒంటరిగా కూర్చున్న వ్యక్తిపై దాడి చేసి గాయపరిచిన అనంతరం అతని వద్ద నుండి మొబైల్‌ను లాక్కుని పారిపోయారు. బాధితుని ఫిర్యాదు మేరకు ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి వారి నుండి మొబైల్‌ఫోన్, ద్విచక్రవాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రెండు కేసుల్లో నిందితులను కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు. కాగా గంజాయి కేసుకు సంబంధించి నిందితుల అరెస్ట్‌లో చక్కని పనితీరు చూపిన హెడ్‌కానిస్టేబుళ్లు సత్యనారాయణ, సునీల్ కుమార్, కానిస్టేబుళ్లు రాము, రంగనాథ్‌లను డిఎస్పి అభినందించారు.

# చికును పడితే చాలు బురదమయంగా మారుతున్న కోర్రేవు, గొల్లహట్టి రోడ్డు

- ఏళ్ల తరబడి ప్రజల ఇబ్బందులు

అమరాపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



బురదమయమైన రోడ్డు

మండలంలోని హేమావతి గ్రామ పంచాయతీకి చెందిన కర్ణాటక సరిహద్దులో వున్న కోర్రేవు - గొల్లహట్టి రోడ్డు చినుకు పడితే చాలు బురదమయంగా మారుతున్నట్లు గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గత వారం రోజులుగా వర్షాలు పడుతుండడంతో ప్రజలు, వాహనదారులు హేమావతి ఆర్‌అండ్ బి రోడ్డు నుండి కోర్రేవు, గొల్లహట్టికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రహదారిలో మోకాలి లోతు గుంతలు వుండడంతో వర్షం వస్తే చాలు బురదమయంగా మారు తుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నట్లు గొల్లహట్టి గ్రామస్తులు రంగస్వామి, ఎన్.నాగరాజు, కె.శ్రీనివాస్, జి.గిరీష్, కెఆర్ హిమంతరాజు, కె. నిజలింగప్ప, దొడ్డిరప్ప, మహాలింగప్ప, పూజారప్ప, చిక్కన్న, తదితరులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం కోర్రేవు గ్రామం కర్ణాటక సరిహద్దులో వుండడం వల్ల అనేకమార్లు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులకు తెలియచేసినా పట్టించుకున్న పాపానపోలేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. తమ గ్రామంలో పురాతన చరిత్ర కలిగిన కోర్రేవు రంగనాథస్వామి ఆలయం వున్నందున ఈ ప్రాంతానికి ఆంధ్రతో పాటు కర్ణాటక ప్రాంతం నుండి అధికంగా భక్తులు వస్తుంటారని వారి ఇబ్బందులు వర్ణణాతీతమన్నారు. విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలన్నా నానా ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు బురదమయంతో పాటు జారుడు స్వభావం వున్న కారణంగా వృద్ధులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, టిడిపి నియోజకవర్గం ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి ప్రత్యేక దృష్టి సారించి కోర్రేవు, గొల్లహట్టి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామ ప్రజలు వేడుకుంటున్నారు.

# పాడైపోయిన గాయత్రి కాలనీ రోడ్డు

అగళి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



పాడైపోయిన గాయత్రి కాలనీ రోడ్డు



గుంతలమయ మైన రోడ్డు

మండల పరిధిలోని గాయత్రి కాలనీ నుంచి మండేమారమ్మగుడి వయా తాండా దేవరపల్లి, తారు రోడ్డు పూర్తిగా పాడైపోయి గుంతల మయంగా మారింది. ఆ రోడ్డుపై ప్రయాణం కష్టంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాయత్రి కాలనీ నుంచి వృద్ధులు, వికలాంగులు గర్భిణీలు అనారోగ్యంగా ఉన్నవారు ఇతర పనులపై మండల కేంద్రానికి రావాలన్నా, ద్విచక్ర వాహనాల్లో కూడా గుంతలమయంగా మారడంతో చాలా కష్టంగా ఉందని ఎన్నో సార్లు ద్విచక్ర వాహనాల్లో ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయని గ్రామస్తులు అన్నారు. పగటి వేళల్లోనే ప్రయాణానికి ఆ రోడ్డులో బహుకష్టంగా ఉంటే ఇక రాత్రి వేళల్లో ప్రయాణం ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. దాదాపు నాలుగైదు కిలోమీటర్లు ఉన్న సదరు రోడ్డును సత్వరమే మరమ్మత్తు కాదు వరుసగా రోడ్డు వేయించాల్సిన పరిస్థితి ఉందని సంబంధిత ఉన్నతాధికారులు చొరవ తీసుకుని పాడైపోయిన గాయత్రి కాలనీ రోడ్డును సత్వరమే బాగు పర్చాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

# కన్నతల్లిని, చదువుకున్న బడిని మరువరాదు



కార్యక్రమంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

లేపాక్షి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

కన్నతల్లిని, చదువున్న బడిని ఎన్నటికీ మరువరాదని 1999 బ్యాచ్ ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆదివారం లేపాక్షి మండలంలోని సిరివరం గ్రామంలో తారకరామా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 సంవత్సరం 10వ తరగతి పూర్త విద్యార్థులు అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తరువాత అపూర్వ కలయిగా ఒకేచోట కలుసుకున్నారు. ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుంటూ ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు కలిసిమెలిసి ఆనందంగా గడిపారు. అప్పటి ఉపాధ్యాయులు నేర్పిన విద్యాబుద్దులు గుర్తుకు తెచ్చుకుని ప్రస్తుత సమాజంలో ఓ స్థాయిలో జీవిస్తుండడం గర్వంగా వుందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అప్పటి ఉపాధ్యాయులు షామీర్‌బాష, కృపసత్యరాజ్, ఆదినారాయణ, ముస్తఫ్‌అహ్మద్, శ్రీశైల, శివరాం, వనజ, మంజునాథ్, దాస్, వెంకటేష్‌లను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# వర్షపునీరు నిల్వకుండా జాగ్రత్త వహించండి



సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ సౌజన్యలక్ష్మి

లేపాక్షి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండలంలో ఎక్కడ కూడా నీరు నిల్వ వుండకుండా చూడాలని మండల తహశీల్దార్ సౌజన్యలక్ష్మి అధికారులను ఆదేశించారు. ఆదివారం మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి విఆర్‌ఒలు, పంచాయతీ కార్యదర్శులు చేయాల్సిన పనులను వివరించారు. ప్రస్తుతం మండల వ్యాప్తంగా వర్షాలు పడుతున్నారని వర్షాల కారణంగా గ్రామాల్లో ఎక్కడ కూడా నీరు నిల్వ వుండకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని విఆర్‌ఒలు, పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. నీరు నిల్వ వుండడం వల్ల దోమలు అభివృద్ధి చెంది సీజనల్ వ్యాధులు వచ్చేందుకు అవకాశం వుంటుందన్నారు. పంచాయతీరాజ్‌శాఖ అధికారులు మండలంలో నిల్వ వున్న నీటిని గుర్తించి స్థానిక అధికారుల సహకారంతో వాటిని తొలగించాలన్నారు. తాగునీటి పైపులు లీకేజి కాకుండా చూడాలన్నారు. మండలంలో పంట నష్టం, హౌసింగ్, విద్యుత్, రహదారులకు సంబంధించి నష్టాల వివరాలు ఎప్పటికప్పుడు రెవెన్యూ కార్యాలయానికి అందచేయాలని ఆదేశించారు. గ్రామీణ ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాన్ని వెంటనే మండల రెవెన్యూ కార్యాలయానికి సమాచారం అందించాలని కోరారు. దోమల వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలన్నారు. వర్షం కారణంగా ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే ట్యాంకర్ల ద్వారా ప్రజలకు తాగునీటిని అందించాలని విఆర్‌ఒలు, కార్యదర్శులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, నీటిపారుదలశాఖ, విఆర్‌ఒలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎర్రబల్లి పద్మనాభరెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి ఉషశ్రీచరణ్



వైసిపి నేత పద్మనాభరెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి

గోరంట్ల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండల వైసిపి సీనియర్ నాయకులు నార్సింపల్లి పంచాయతీలోని ఎర్రబల్లి గ్రామానికి చెందిన పద్మనాభరెడ్డి కొంతకాలంగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ అనంతరం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో ఆదివారం మాజీ మంత్రి ఉషశ్రీచరణ్ పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఉషశ్రీచరణ్‌తో పాటు బూదిలి మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు నార్సింపల్లి రఘురామిరెడ్డి, మాజీ అగ్రి అడ్వైజరీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, తదితరులు పద్మనాభరెడ్డి నివాసానికి చేరుకుని మెరుగుపడుతున్న ఆయన ఆరోగ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# "పచ్చ"ని వేడుకల్లో.."కమ్మ"ని భోజనాలు

-30 ఏళ్ల బాబు పాలన, 50 ఏళ్ల సినీ చరిత్ర వెరసి..అశోక్‌రెడ్డి బర్త్‌డే నాడు సేవా కార్యక్రమాలు



కేక్ కటింగ్‌లో పాల్గొన్న టిడిపి అగ్రనేతలు

గోరంట్ల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 30 ఏళ్ల ముఖ్యమంత్రి పదవిలో కొనసాగిన నేపథ్యంతో పాటు సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 50 ఏళ్ల సినీ చరిత్ర పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ గోరంట్ల మండల నాయకులు పచ్చ అశోక్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆదివారం గోరంట్ల పట్టణంలో పెద్దఎత్తున ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బస్టాండ్‌లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పుట్టినరోజు జరుపుకుంటుననపచ్చ అశోక్ బర్త్‌డేని పురస్కరించుకుని ప్రత్యేకంగా తయారు చేయించిన కేక్‌ను ప్రముఖుల చేతుల మీదుగా కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు పుట్టపర్తికి చెందిన సీనియర్ నాయకులు రామ్‌లక్ష్మణ్‌లతో పాటు మండల నాయకులు, మాజీ మండల కన్వీనర్ రాజారెడ్డి, గిరిధర్‌గౌడ్, అజంతుల్లా, మాజీ సర్పంచు రవినాయక్, కమ్మవారిపల్లి శేఖర్, పెట్లకుంటపల్లి శేఖర్, ఈడిగ శ్రీనివాసులు, మాజీ డీలర్ సోమశేఖర్, గుత్తా ఆంజనేయచౌదరి, గుమ్మయ్యగారిపల్లి హరి, గంగంపల్లి జయ, శ్రీధర్, మల్లాపల్లి నరేష్‌యాదవ్, జనసేన నాయకులు కావేవి, బిజెపి నాయకులు అడ్వకేట్ రమా పావనిరాయల్, తదితరులు హాజరయ్యారు. అనంతరం వంద లాది మందికి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గంగంపల్లి నరసింహులు, పూల వెంకటేష్, రామ్మోహన్, సూరి, వెంకటేష్ పాల్గొన్నారు.

# పర్యావరణ హితం కొరకు మొక్కలు నాటాలి




మొక్కలు నాటుతున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ఆదివారం నాడు స్థానిక శిల్పారామం నందు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ సందేశం మేరకు వనమహోత్స కార్యక్రమంలో భాగంగా ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటి మరియు ప్రగతిపథం ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో మూడవ పట్టణ ఎస్.ఐ. గౌని గోపాలుడు, జిల్లా అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ మల్లికార్జున, ఎస్సార్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ ఎం.విష్ణుప్రియ, ఇంటర్‌నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు జగ్గా రఘు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఎడ్యుకేషన్ సొసైటి కార్యదర్శి నాగశివ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వాలంటీర్ మహేంద్ర ధోని, ఎస్.వనవి, వాలంటీర్‌లు రుకుబ జయ మారతి, దివ్యతేజ, తేజస్విని,అమృత, ఏర్రిస్వామి పాల్గొన్నారు.

# పట్టు చీరల డబ్బులు ఇప్పించండి.. మహాప్రభో..

- ధర్మవరం వ్యాపారి ఆవేదన..!

ధర్మవరం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



నిరసన వ్యక్తం చేస్తున్న వ్యాపారి

చిత్తూరుజిల్లా తిరుపతి నియోజకవర్గంలోని చంద్రగిరికి చెందిన కందుకూరు గాయత్రి నమ్మకంగా వ్యాపారం చేస్తూ నన్ను 50 లక్షల వరకు మోసం చేసిందని ధర్మవరం వస్త్ర వ్యాపారి ముత్తు శక్తి సాయికుమార్ ఆవేదన వ్యక ్తం చేశారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ.. రెండున్నర సంవత్సరాలుగా పట్టు చీరలను గాయత్రి తీసుకుంటూ నమ్మకంగా వ్యాపారం చేసేదని, ఇటీవల కొన్ని నెలల కిందట తాను ధర్మవరం నుంచి పట్టు చీరలను గాయత్రికి ఇవ్వడం జరిగిందని తీసుకున్న సరుకు డబ్బులు తిరిగి చెల్లించకపోవడంతో మోసపోయినట్లు గ్రహించానని తెలిపారు. అందుకే, ఇటీవల చంద్రగిరిలోని గాయత్రి ఇంటికి వెళ్లడం జరిగిందని, అక్కడ వారం రోజుల నుంచి పడిగాపులు కాసినా కూడా ఆమె స్పందించకపోవడంతో మీడియాను ఆశ్రయించడం జరిగిందని తెలిపారు. గాయత్రి ధర్మవరంలో తనతోపాటు మరికొందరిని కూడా మోసం చేసినట్లు సాయి తెలిపాడు. ఇదే తరహాలో తమిళనాడు వ్యాపారులను మోసం చేసి 20 కోట్లు కూడా కాజేసిందని తమిళనాడు మీడియాలో ప్రసారమైన కథలను చూపించాడుసాయి. తనకు న్యాయం జరిగేంత వరకు కదిలేది లేదని వారు స్పష్టం చేశారు. ఇంటిముందు నిరసన తెలుపుతూ ఉంటే పోలీసులతో అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు. నాకు న్యాయం జరిగేంత వరకు నేను దేనికైనా సిద్ధమని సాయి తెలియజేశారు. ఇలాంటి మోసగాళ్లను ప్రజా పాలకులు, పోలీసులు గుర్తించి శిక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చేనేత వ్యాపారస్తులకు అండగా నిలవాలని కోరుతున్నాడు.

# ఇసుక డంపింగ్‌ను అడ్డుకున్న గ్రామస్తులు



ఇసుక అక్రమంగా తరలిస్తున్న దృశ్యం

ధర్మవరం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ధర్మవరం మండలం నేలకోట తండా వద్ద గ్రామానికి చెందిన బాలాజీ నాయక్ అనే వ్యక్తి అక్రమంగా ఇసుకను తరలించి అమ్ముకోవడం కోసం డంపింగ్ చేస్తున్న విషయాన్ని గ్రామస్తులు గమనించి ఆదివారం ఉదయం అడ్డుకున్న సంఘటన చోటు చేసుకుంది. చాలా కాలంగా అక్రమంగా ఇసుక తరలింపు కొనసాగుతోందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అందుకోసమే గ్రామస్తులు వెళ్లి ఇసుక అక్రమంగా తరలింపును అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణా జరగకుండా చూడాలని నేలకోట తాండ గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామానికి చెందిన కొందరు ఇసుకాసురులు ఇసుకను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్తులు ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై వాగ్వివాదానికి దిగుతున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి




నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ధర్మవరం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సెప్టెంబర్ 1వ తేదిన పెన్షన్ విద్రోహ చీకటి దినంగా అభివర్ణిస్తూ ధర్మవరం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద ఏపిటిఎఫ్ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు కె.బలరాముడు,, సానే రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షుడు బలరాముడు మాట్లాడుతూ.. పాత పెన్షన్ విధానం (ఓపిఎస్) తప్ప ఏ ఇతర ప్రత్యామ్నాయ విధానాలు మాకు ఆమోద యోగ్యం కాదని, ఉద్యోగ ఉపాధ్యాయుల 20 సంవత్సరాల కోరికను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్ శక్తులకు, పెత్తందారులకు తలొగ్గి ఉద్యోగ, ఉపాధ్యా, కార్మికుల పట్ల సిపిఎస్, జిపిఎస్, యుపిఎష్ అంటూ కేవలం పేరు మారుస్తూ ఉపాధ్యాయులను మధ్య పెడుతున్నారని, భవిష్యత్తులో జీరో పెన్షన్ విధానాన్ని తెస్తారేమో అని ఎద్దేవా చేశారు. ప్రాథమిక విద్యకు గొడ్డలిపెట్టు అయిన జీవో నెంబర్ 117ను, మున్సిపల్ పాఠశాల వ్యవస్థకు ప్రతిబంధకమైన జీవో నెంబర్ 84ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ధర్మవరంజోన్ పరిధిలో గల ధర్మవరం పట్టణ, రూరల్ బాధ్యులు ఈశ్వరయ్య శివానంద, చెన్నేకొత్తపల్లి మండల బాధ్యులు చందమూరు శివయ్య, బాలయ్య, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను విద్యావంతులను చేయండి

- హనుమంతనాథ స్వామిజీ



కార్యక్రమంలో స్వామిజిని సన్మానిస్తున్న దృశ్యం

పావగడ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

కుంచిటిగ సామాజిక వర్గాం వారు తమ పిల్లలను విద్యావంతులను చేయాలని అప్పుడే అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందవచ్చన్నారు. ఎలె రాంపుర శ్రీ మ ఠం హనుమంతనాథస్వామిజీ తెలిపారు. ఆదివారం తాలూకాలోని ముగదాళ బెట్ట గ్రామంలో కుంచిటిగ యువక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కెంపెగౌడ్, బనుమయ్య జయంతోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కుంచిటిగల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యంగా యువత దురలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. పేద విద్యార్థులకు తమ మఠం నుంచి ఉచిత విద్యను అందిస్తామన్నారు. సమాజంలో ప్రతి మనిషజ సంఘజీవి, త్యాగజీవి, స్నేహ జీవిగా బ్రతకాలన్నారు.

కుంచిటిగలను ఓబిసి జాబితాలో చేర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కుంచిటిగలు ఐక్యమత్యంగా ఉండాలని ఐక్యమత్యమే మహాబలమని పేర్కొన్నారు. కుంచిటిగల సంఘటన కోసం యువత నడుం బిగించాలన్నారు. పావగడలో కుంచిటిగల విద్యార్థులకు హాస్టల్ భవన నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహాయాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్, మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప, ఎస్‌పి ఈరన్న, జానకిరామ్, డాక్టర్ కిరణ్, కేఓఎఫ్ అధ్యక్షులు ఉదయ్‌కుమార్, జగన్నాథ్, సుశీలమ్మ, సిహెచ్ పాళ్య హనుమంతరాయప్ప, మంజునాథ్, విజయసింహ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

- ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు



రోడ్డును మరమ్మత్తులు చేస్తున్న దృశ్యాలు

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండల పరిధిలోని, ధర్మవరం నుంచి మేడాపురం రహదారి, గత కొంతకాలంగా వాహనాల రాకపోకల రద్దీతో రహదారి శిథిలమైన కంకర తేలి గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు, తీవ్ర అసౌకర్యంగా మారింది రోడ్డు దుస్థితి గురించి దినపత్రికలో పలు మార్లు వార్త కథనాలు వచ్చినా, నాయకులు కానీ అధికారులు కానీ పట్టించుకున్న పాపాన పోలేదు, 2019లో ప్రచార నిమిత్తం మేడాపురం గ్రామానికి ఎన్నికల ప్రచార నిమిత్తం వచ్చిన తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి ధర్మవరం నుంచి మేడాపురం రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని గొల్లమండ్లపల్లి నామాల మేడాపురం గ్రామాల ప్రజలు విన్నవించుకున్నారు. తాను గెలిస్తే మేడాపురం వరకు తారు రోడ్డు ఏవయిస్తానని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. 2019 ఎన్నికలలో గెలిచినా తరువాత రహదారి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామాల ప్రజలు పెదవి విరుస్తునానరు. నిధులు కొరత రోడ్డు పనులు చేయించలేక పోయానని తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రజలకు వివరించారు. 2024 ఎన్నికలలో తనను గెలిపిస్తే టిడిపి అధికారంలోకి రాగానే రోడ్డు మరమ్మత్తులు చేపడుతానని ఎన్నికల ప్రచారంలో ప్రజలకు హామీ ఇచ్చారు. పరిటాల సునీత విజయం సాధించి పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలలు తిరగకనే దర్మవరం నుంచి మేడాపురం రహదారి పనులు ప్రారంభించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబట్టుకున్నారని అంటున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# విలేకరుల నూతన కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు

గుడిబండ, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

గుడిబండ మండలంలో ప్రింట్ అండ్ఎలక్ట్రానిక్ మీడియా నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విలేకరుల యూనియన్ అధ్యక్షుడిగా షబ్బీర్ (ఈనాడు), ప్రధాన కార్యదర్శిగా తిమ్మన్న (వార్త), గౌరవ అధ్యక్షులు బి.నాగరాజు (ప్రజాశక్తి), సన్న లింగప్ప( ఆంధ్రజ్యోతి), ఉపాధ్యక్షులుగా రంగనాథ్‌ను (ఈసీమా), కోశాధికారిగా సురేష్(సాక్షి), గౌరవ సలహాదారులుగా రాజ్‌కుమార్, బీహెచ్‌రాయుడు, సహాయ కార్యదర్శిలుగా తిప్పేస్వామి (ఆర్టిఐ), రంగధామప్ప (తేజన్యూస్), కొంకల్లు శివన్న (విశాలాంధ్ర) ఈసీ మెంబర్లుగా హనుమంతరాయుడు (అంజన్ టివి), శివరాజు (జనం) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు షబ్బీర్, ప్రధాన కార్యదర్శి తిమ్మన్నను మాజీ అధ్యక్షులు సన్నలింగప్ప, సలహాదారులు రాజ్‌కుమార్‌ను ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు వారికి శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు షబ్బీర్, ప్రధాన కార్యదర్శి తిమ్మన్న మాట్లాడుతూ.. మండలంలోని విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించడానికి ఎళ్లవేళలా ముందుండి పరిష్కరిస్తామని విలేకరులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా విలేకరులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. విడుతల వారీగా ఆ సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

# సిపిఎస్ వ్యతిరేకంగా ఏపిటిఎఫ్ మానవహారం




ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయ సంఘం నేతలు

గోరంట్ల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ (257) రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మండల కేంద్రమైన గోరంట్లలో సిపిఎస్ రద్దుకు వ్యతిరేకంగా మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండలశాఖ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ అసలే వద్దు ఒపిఎస్ ముందు అని ఉద్యోగులకు గుదిబండగా వున్న సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఏపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సిరాజుద్దిన్ మాట్లాడుతూ ఒపిఎస్‌కు ప్రత్యామ్నాయం ఏది లేదని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ మండల నాయకులు సుధాకర్‌రెడ్డి, సిరాజుద్దీన్, సుధాకర్, వెంకటరమణ, మోహన్‌బాబు, వెంకటనారాయణరెడ్డి, బాలకృష్ణ, చంద్రమౌళి, వెంకటేశులు, నగేష్, దామోదర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నరసింహులు, వెంకటరాముడునాయక్, లక్ష్మీపతి, రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# గుంతలమయమైన రోడ్లకు మరమ్మతు





రోడ్డు మరమ్మతు చేసిన దృశ్యం

అమరాపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురంలో గుంతలమయమైన రోడ్లకు ఆదివారం మన్ను తరలించి మరమ్మతు చేశారు. బస్టాండ్ ఆవరణతో పాటు అమరాపురం, మడకశిర ప్రధాన రోడ్ల మరమ్మతులను స్థానిక పంచాయతీ సర్పంచు వాగేష్, గ్రామ పంచాయతీ కార్యదర్వి భాస్కర్‌ల ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ద్వారా మట్టి తోలి రోడ్లకు మరమ్మతు చేయించారు. రోడ్డులో గుంతలు అధికంగా వుండడంతో వాహనహదారులతో పాటు ప్రజలు ఇబ్బంది పడేవారు. చినుకు పడితే చాలు బస్టాండ్ ఆవరణతో పాటు ప్రధాన రహదారి చిత్తడిగా మారేది. గత 15 రోజుల క్రితం మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు బస్టాండ్ ఆవరణాన్ని పరిశీలించి మరమ్మతు చేయాలని స్థానిక గ్రామ కార్యదర్శిని ఆదేశించడం విదితమే.

## స్వామి దయానంద గురుకులంలో అన్నప్రసాద వితరణ



అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం



చిన్నారులతో ట్రస్ట్ సభ్యులు

అనంతపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

స్వామి దయానంద గురుకులం పుల్లలరేవు ఆదినారాయణరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సేవా భారతి అనుసంధానం గ్రామీణ పేద రైతుల భాలుర ఉచిత వసతి గృహంలో శ్రీవారి సేవకులు, దాతలు ఆరువేటి శార దమ్మ, చాపల శివ, సహకారంచే నారాయణ సేవా (అన్న ప్రసాదం) కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ రాము, ఆర్వేటి అనిల్, బెల్లం కొండ ప్రసాద్, హనుమంతకారి సాయినాథ్, గూడూరు రాజేష్, ఉల్లిగడ్డల ప్రకాష్, వరగాని శ్రీనివాసరావు, మల్లాపురం దిలీప్‌కుమార్, చాపల శివ, బుర్ర ముఖేష్ గౌడ్, వరగాని శ్రీనివాసరావు, మల్లాపురం దిలీప్ కుమార్, చాపలశివ, బుర్ర ముఖేష్ గౌడ్, గండికోట సురేష్‌కుమార్, మేకల నాగరాజు, మొదలగు వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

## కొనసాగుతున్న సత్యసాయి కార్మికుల సమ్మె



సమ్మెలో పాల్గొన్న శ్రీ సత్యసాయి ప్రాజెక్టు కార్మికులు

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ప్రజల దాహార్తిని తీరుస్తున్న శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టులో పనిచేస్తున్న 532 మంది కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారానికి 11వ రోజుచేరుకుంది శ్రీ సత్యసాయి వాటర్ సప్లై ప్రాజెక్టు ఎదుట చేపట్టిన సమ్మె కొనసాగుతుంది.ఈ సందర్భంగ కార్మిక సంఘం నాయకులు కె.రాఘవేంద్రచారి మాట్లడుతూ జిల్లాలో శ్రీ సత్యసాయి వాటర్ ప్రాజెక్టు ద్వారా 600 గ్రామాలకు మంచినీటి సరఫరా చేస్తున్న కార్మికులకు గత 6 నెలలనుండి వేపతనాలు చెల్లించడంలేదు.వేతనాలు చెల్లించాలని సంబందిత బోర్డు అదికారులు,జిల్లా కలెక్టర్,ఆర్థిక శాఖ మంత్రి,మిగత ప్రజా ప్రతి నిదులకు విన్నవించినా మా సమస్య పరిష్కారం కాలేదు, సమ్మెచే యడం వలన 600 గ్రామాలకు తాగునీరు నిలిచి పోయింది. ఇప్పటికైయినా అదికా రులు చొరవచూపి బకాయివేతనాలను చెల్లించాలని కోరడమైనది.ఈ కార్యక్ర మంలో కార్మికులు రాఘవేంద్రచారి తోపాటు లక్ష్మన్న,కిష్టప్ప, విశ్వ రూప, నాగరాజు, పెద్దనల్లప్ప,నారాయణ ,నరహరి,భాస్కర్‌రెడ్డి ,సాగర్, విశ్వనాథ్,పోతలయ్య తదితిరులు పాల్గొన్నారు.

### జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో పాల్గొనండి - మండల కన్వీనర్ తోట ఓబులేసు

శింగనమల, ప్టెంబర్ 1 ప్రభాతవార్త



తోట ఓబులేసు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయితీరాజ్‌శాఖ మంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా నేడు (సోమవారం) గుమ్మేపల్లి గ్రామంలో ఉదయం 9 గంటలకు జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ మండల కన్వీనర్ తోట ఓబులేసు తెలిపారు. అనంతరం కేక్‌కటింగ్, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కావున నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, అభిమానులు, వీర మహిళలు ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఏఐటియుసి జెండా ఆవిష్కరణ

నంబులవూలకుంట, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:



జెండా ఆవిష్కరణకు ర్యాలీగా వెళ్తున్న ఏఐటియుసి నాయకులు, కార్యకర్తలు

మండల కేంద్రంలోని సోలార్ పవర్ ప్లాంట్ సెక్యూరిటీ వర్కర్స్ యూని యన్ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా కార్యదర్శి, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు ఎం.వేమ య్యయా దవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఏఐటియుసి జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌పికుంట పరిసర ప్రాంతాల్లో 4000 కోట్లు యూరేనియం ప్రాజెక్ట్‌కు వ్యతిరేఖంగా జరిపిన పోరాట ఫలితమే ఈ సోలార్ ప్రాజెక్ట్ ఇక్కడికి రావడానికి కారణమన్నారు. సోలార్‌లో భూములు కోల్పోయిన రైతులకు ఇంటికి ఒక ఉద్యో గం చొప్పన ఇర్చారనీ, అరకొర పరిహారం చెల్లాయన్నారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా ఉద్యోగులకు అభద్రత కల్పించడం సరైన పద్దతి కాదని, ఉద్యోగులకి సరైన భద్రత కల్పించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి లియాకత్, ఏఐటియుసి మధు నాయక్, ఎన్‌పికుంట ఇలియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయాలి



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

అనంతపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ చీకటి దినంగా అభివర్ణిస్తూ అనంతపురం తహశీల్దార్ కార్యాలయం, పాత తాలూకా కేంద్రం వద్ద ఎపిటిఎఫ్ అనంతపురం జిల్లాప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పోరేట్ పెట్టుబడులకు తలొగ్గి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల పట్ల సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ అని కేవలం పేరు మారుస్తూలేని ఆశలను నెలకొల్పి ఉపాధ్యాయులను మభ్య పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా కార్యదర్శిలు నరేష్; సతీష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సర్దార్‌వలి, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కోటిగారి వన్నప్ప, జిల్లా నాయకులు రంగనాయకులు, చిదంబరెడ్డి, పట్నం శ్రీనివాసులు, సూర్యనారాయణ, పుల్లయ్య, హిమగిరి ప్రసాద్, చిదంబరయ్య, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు పాల్గొన్నారు.

## నేడు వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు

### - హాజరు కానున్న జిల్లా వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి

.శింగనమల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో ఉదయం 9:30 గంటలకు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైఎస్ఆర్‌సిపి నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించనున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, సర్పంచులు, వైకాపా ముఖ్య నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

### నల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న బండారు లీలావతి

శింగనమల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలం కనంపల్లి నల్లమ్మ అమ్మవారిని ఆదివారం టిడిపి సీనియర్ నాయకురాలు బండారు లీలావతి దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.



నల్లమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న బండారు లీలావతి

## ఉచిత వైద్య శిభిరానికి అనూహ్య స్పందన

### - తాను పుట్టిన గ్రామంలో మొదటి వైద్య శిభిరం
### - ఆదర్శంగా నిలిచిన గైనకాలజిస్ట్ డాక్టర్ కొప్పెర్ల మానసారెడ్డి



గైనకాలజిస్ట్ డా.కె.మానసారెడ్డి



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ మానసారెడ్డి

శింగనమల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆర్టిసి బస్టాండ్ వద్ద ఆదివారం గైనకాలజిస్ట్ డాక్టర్ కొప్పెర్ల మానసారెడ్డి నిర్వహించిన ఉచిత వైద్య శిభిరానికి మహిళల నుంచి అనూహ్య స్పందన లభించింది. మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ ఆరోగ్య సమస్యలను తెలియపరిచి డా.మానసారెడ్డితో చికిత్స పొందారు. ఈ సందర్భంగా వారికి ఉచితంగా బిపి, షుగర్ లెవెల్స్ మందులు పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు, కాంట్రాక్టర్ కొప్పెర్ల గొల్లారెడ్డి త్రివేణిల కుమార్తె డాక్టర్ కొప్పెర్ల మానసరెడ్డి తాను ఎంబిబిఎస్, ఎంఎస్ కన్సలెంట్ అబ్స్టేట్రిసియన్ పూర్తి చేసి తన మొదటి ఉచిత వైద్య శిబిరాన్ని తాను పుట్టిన గ్రామంలోనే నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ఆమె పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులు పలువురు మాట్లాడుతూ.. తమ గ్రామానికి చెందిన కొప్పెర్ల మానసారెడ్డి డాక్టర్‌గా మా గ్రామస్తులకే వైద్యం అందించడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు.

---

## కదిరిలో చేనేత, హస్త కళ ప్రదర్శన, విక్రయ కేంద్రం ప్రారంభం

కదిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

పట్టణంలోని కోనేరు సమీపంలో టిటిడి కళ్యాణ మండపం ఎదురుగా ఆదివారం చేనేత హస్త కళ ప్రదర్శన అమ్మకాల కేంద్రాన్ని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ప్రారంభించారు. కళాజ్యోతి, హ్యాండీ క్రాఫ్ట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత హస్త కళ ప్రదర్శన అందరికీ ఆకట్టుకుంది. చేనేత వస్త్రాలు, బ్లాక్, ప్లేయిన్ శారీష్, పోచంపల్లి, బెంగాలి కాటన్, మంగళగిరి, నారాయణ పేట, ధర్మవరం, మధ్యప్రదేశ్, టాస్కర్ తదితర శిల్క్ చీరలు, లక్నో చీరలు, డ్రస్ మెటీరియల్, కళంకారి, మంగళగిరి, నారాయణవనం, బెడ్‌షీట్స్, హస్తకళ వస్తువులు, హైదరాబాద్ ముత్యాలు, ఆభరణములు, గోల్డ్ కవరింగ్ ఆభరణంలు, కొండపల్లి ఏటికొప్పక చెక్క బొమ్మలు వైట్ మెటల్, వంటి తదితర బొమ్మలు విక్రయశాలలో అందు బా టులో ఉంటా యని, ప్రతి ఒక్కరూ చేనేత వస్తువులు కొనుగోలు చేయాలని సూచిం చారు. కార్య క్రమం లో శ్రీ కళాజ్యోతి, హ్యాండిక్రాఫ్ట్ వెల్ఫేర్ సొసైటీ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



చేనేత హస్త కళ ప్రదర్శనను ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

## పాత పెన్షన్ విధానం సాధించడమే ఎస్‌టియు లక్ష్యం

నంబులపూలకుంట, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:

రాష్ట్రంలో అమలవుతున్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు. సిపిఎస్, జిపిఎస్, యూపిఎస్ విధానాలకు వ్యతిరేఖంగా ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని ఎస్‌టియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌టియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్‌రెడ్డి, చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగ భద్రత, భవిష్యత్తుకు భరోసా లేని సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని గత రెండు దశాబ్దాలుగా పోరాడుతున్నామనీ, ప్రభుత్వాలు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరిస్తామని హామీలు ఇస్తున్నాయి తప్పా అమలుపై మీనమేషాలు లెక్కిస్తున్నాయని ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా హామీ ఇవ్వని అనేక రాష్ట్రాలు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరుస్తున్నాయని, రాష్ట్రంలో మాత్రం ఓపిఎస్ తీసుకురావడంతో కమిటీలతో కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు.

పెన్షన్ ఉద్యోగి హక్కు అని బిచ్చం కాదనీ, 30 సంవత్స రాలు ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి పదవీ విరమణ అనంతరం గౌరవప్రదంగా జీవించాలంటే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని తెలిపారు. ఉద్యోగి కాంట్రి బ్యూషన్ లేని ఓపిఎస్ విధానం ప్రతి ఉద్యోగి ఆకాంక్షిస్తుంటే, ప్రభుత్వాలు మాత్రం ఉద్యోగి ఆకాంక్షలకు విరుద్దంగా ఆలోచిస్తూ రాష్ట్రంలో సిపిఎస్ స్థానంలో జిపిఎస్ అమలుకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిందని, ఉద్యోగుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడతంతో నిలుపుదల చేసిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మరో కొత్త పెన్షన్ పథకంగా యూపిఎస్ విధా నాన్ని ఆగష్టు 22న క్యాబినెట్ ఆమోదంతో తీసుకువచ్చిందని, ఈ యూపిఎస్ పెన్షన్ విధానాన్ని అవసరమైతే రాష్ట్రాల అమలు చేసుకోవచ్చని సూచనలు చేసిందని తెలిపారు. సిపిఎస్, జిపిఎస్ విధానాలకు కేంద్రం తీసుకొచ్చిన యూనిఫైడ్ పెన్షన్ విధానంకి తేడా ఏం లేదని, కార్పోరేట్ శక్తులకు ఉపయో గపడే ఇలాంటి విధానాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం పక్షాన తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నామన్నారు. పాత పెన్షన్ విధానానికి ఈ కొత్త పెన్షన్ పథకాలకు పోలికే లేదని, వెంటనే ఉద్యోగి కాంట్రిబ్యూషన్ లేని పాత పెన్షన్ విధానాన్ని రాష్ట్రంలో పునరుద్దరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ఆర్థిక కమిటీ మెంబర్ శ్రీనివాసులు, జిల్లా ఆర్థిక కార్యదర్శి గోపాల్‌నాయక్, పూర్వ రాష్ట్ర ఆర్థిక కమిటీ మెంబర్ ప్రసాద్, జిల్లా అసోసి యేట్ అధ్యక్షులు జవహర్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీప్రసాద్, జిల్లా కౌన్సిలర్ ఎన్‌వియన్ ప్రసాద్, జిల్లా ఆర్థిక కమిటీ సభ్యులు సంపత్‌కుమార్, సుందర సుకుమార్, జిల్లా కార్యదర్శి రవిచంద్ర, జిల్లా కౌన్సిలర్ కిష్టప్ప, నరసిం హమూర్తి, నాగేంద్ర, రామాంజి, వీర మహేశ్వర, రవి నాయక్, శంకర్‌నాయక్, శంకర్, నారాయణ, సుధాకర్, క్రిష్టప్ప, శ్రీనివాసులు, విజయ్‌కు మార్, నాగేంద్ర, రామచంద్రరాజు, చంద్ర, సురేష్, వర్మ పాల్గొన్నారు.

## చెరువును పరిశీలించిన అధికారులు

పుట్లూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



చెరువును పరిశీలిస్తున్న అధికారులు

మండల కేంద్రంలోని చెరువును అధికారులు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షం నీరు చెరువుకు ఏ మేరకు చేరింది అన్న దానిపై హెచ్ఎల్‌సి ఎఇ ఫణీంద్రను తహశీల్దార్ శేషారెడ్డి, ఎంపిడిఒ యోగానందరెడ్డిలు అడిగి తెలుసుకున్నారు. చెరువుకు 50 శాతం నీరు చేరిందని, ఇప్ప టికే చుట్టు పక్కల భూగర్భజలాలు పెరిగాయన్నారు. జాజికొండవాగు ద్వారా పుట్లూరు చెరువుకు నీరు చేరేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

### సిఐని సన్మానించిన సర్పంచు సంజీవరాయుడు

యాడికి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



సిఐని సన్మానిస్తున్న సర్పంచు సంజీవరాయుడు

మండల కేంద్రంలోని పోలీసుస్టేషన్‌లో ఆదివారం సిఐ ఈరన్నను తూట్రాళ్లపల్లి సర్పంచు సంజీవరాయుడు శాలువా, పూలమాలతో సత్కరించారు. శాంతి భద్రతలను పరిరక్షిస్తూ మండల ప్రజల యోగక్షేమాలే తమ ప్రథమ కర్తవ్యంగా భావిస్తూ పోలీసులు నిర్వర్తిస్తున్న విధులు అందరికి ఆదర్శనీ యమని సర్పంచు తెలిపారు. సర్పంచుతో పాటు నాయిబ్రాహ్మణ సంఘం మండల ఉపాధ్య క్షులు రామసుబ్బయ్య, మండల ఆటో కార్మిక సంఘం ఉపాధ్యక్షులు లక్ష్మయ్యలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ వైద్యశాలను తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి

యాడికి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



గర్భవతిని వివరాలు అడిగి తెలుసుకుంటున్న వైద్యాధికారి దేవి

మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలను ఆదివారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఈబి దేవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రిలో నిట్టూరు గ్రామానికి చెందిన దాసరి లావణ్య అనే గర్భవతిని ఆరోగ్యం గురించి వివరాలు అడిగి తెలు సుకున్నారు. ఈమె కాన్పు సమ యంలో పది రోజుల వున్నదని అయితే ప్రకృతి విపత్తు తుఫాను కారణంగా నిట్టూరు వంక ప్రవహించే అవకాశం వున్నందున ముందు జాగ్ర త్తగా ఆమె కాన్పుకు ఎటువంటి ఆటంకం కలగకుండా ఆసుపత్రిలో చేర్పిం చారు. అనంతరం రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సల హాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు పరమేశ్వర్, సిబ్బంది రాం ప్రసాద్‌గౌడ్, బుజేదా, మద్దిలేటి, వెంకటలక్ష్మి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

### వినాయకుని మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి - రూరల్ సిఐ సుబ్రమణ్యం

యల్లనూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



సిఐ సుబ్రమణ్యం

వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలో వినాయకుని మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి అని రూరల్ సిఐ సుబ్రమణ్యం పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వినాయకుని విగ్రహం ఏర్పాటు చేయాలనుకునే వారు ఆన్‌లైన్ ద్వారా పోలీసులకు వినతిపత్రం అందచేయాలన్నారు. పోలీసుల సూచనలు, నిమజ్జనం కోసం కేటాయించిన రూట్, స్థలం తప్పక పాటించాలని సిఐ తెలియచేశారు.

## మండల కేంద్రంలో పారిశుద్ధ్య పనులు

పుట్లూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్న దృశ్యం

మండలంలో గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు గ్రామాల్లో సైడ్ కాలువలు స్తంభించిపోవడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. దోమలు ఉత్పత్తి కాకుండా కాలువలు శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ యోగానందరెడ్డి, ఇఒఆర్‌డి ఆనంద్, పంచాయతీ సెక్రటరీ, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



కార్యక్రమంలో పాల్గొన్న పూర్వవిద్యార్థులు

అమడగూరు. సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

అమడగూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2012 సంవత్సరానికి చెందిన 10వతరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి కళ్యాణమండపంలో అపూర్వ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు ఆప్యాయంగా పలుకరించుకుంటూ తమ భవిష్యత్తు కార్యాచరణ గురించి విధుల గురించి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్య నేర్పిన అప్పటి గురువులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి పాదాభివందనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాశీంఖాన్, తెలుగు ఉపాధ్యాయులు మహేశ్వర్‌రెడ్డి, అటెండర్ శ్రీనివాసరావు, గణితం ఉపాధ్యాయులు వేమనారాయణ, సోషియల్ ఉపాధ్యాయులు శ్రీరామ్‌నాయక్, ఫిజిక్స్ టీచర్ రవికుమార్, సైన్స్ టీచర్ ప్రభాకర్‌రెడ్డి, పిటి టీచర్ హరినాథ్, హింది టీచర్ సుధీర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్దరించాలి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ షెడ్యూల్డ్ ట్రైబ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సిపిఎస్‌రద్దు చేసి ఓపిఎస్‌ను పునరుద్దరిచాలని ఎపి ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేసి వినూత్న నిరసన కొవ్వొత్తులతో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్థానక అధ్యక్షులు కటిక జయరాం, పెన్షనర్ అసోషి యేషన్ అధ్యక్షులు లక్ష్మినారాయణ, నారాయణస్వామి, ఆంజినేయులు, సునీత, శాంతిముని, గంగాధర్, ఆదిశేషు, శాంతిముని, ఓంకార్, శాంతి స్వరూప్, నరసింహులు, ప్రభాకర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా కూచిపూడి రంగ ప్రవేశం

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త





కూచిపూడి రంగ ప్రవేశం దృశ్యం

స్థానిక విజయ సిందూరి రంగస్థల వేదిక విద్యుత్ నగర్‌లోని ఈ పంచముఖ ఆంజినేయస్వామి మందిరంలో జరిగిన కూచిపూడి రంగ ప్రవేశం కన్నుల పండువగా జరిగింది. కుమారి జేనీషారెడ్డి, కుమా రి ఈ దేవాంక్షిత, కుమారి మోక్ష శ్రీ, కుమారి యశ స్విని, కుమారి తను శ్రీల అభినయంతో వేదిక ప్రాంగ ణం కరతాల ధ్వనులతో నిండిపోయింది. జేనీషా- నవరసాభినయం, దేవాన్షిత -కృష్ణశబ్దం, యశస్వ్విని-తిల్లానా, మోక్షశ్రీ- దశావ తార శబ్దం, తనుశ్రీ -గణపతి కౌతం అందరూ అభినయించిన కూచి పూడి నాంది, తరంగం ప్రేక్షకులను అలరించాయి. కూచిపూడి కళా కేంద్రం నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రముఖ నర్తకి జ్యోతిగల్ గలి దీప ప్రజ్వలనతో ప్రారంభమైంది. భారతీయ నృత్య సంస్థాన్ హైదరాబాద్ తరపున ప్రముఖ నాట్య కళాకారిణి కుమారి యామిని ఒరుగంటి న్యాయ నిర్ణీతక వ్యవహరించి కళాకారులకు యోగ్యతా పత్రాలను అందజేశారు. ఆలయ ధర్మకర్తలు మోహన్‌రావు, వేణుగోపాల్ పిల్లలను ఆశీర్వదించారు. కూచిపూడి కళా కేంద్ర కళాకారులు రాధాకృష్ణ, శివస్తుతి నాట్యాలతో ప్రేక్షకులని అలరించారు. ఈ కార్యక్రమం శ్రీదేవి నిర్వహించగా అనిత వందన సమర్పణ చేశారు. కార్యక్రమానికి గురువు నటరాజ కృష్ణమూర్తి, నట్టువాంగం శ్రీదేవి భరత్ గాత్రం, కుమార్ మృదంగం, నందకుమార్ వయోలిన్ మేకప్ మస్తాన్‌వలి, సహకారమందించారు.

## వేదమంత్రాఓచ్చారణలతో మహా చండీ యాగం

అనంతపురం కల్చరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

శారదానగర్‌లోని శృంగేరి శంకరమఠంలో వేద పండితుల మంత్రోచ్చారణలతో మహా ఛండీ యాగం ఘనంగా నిర్వహించారు. చతుర్థశి అమావాస్య పురస్కరించుకుని పండితులు అనంత ఆచార్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ప్రాంగణంలో మహా కాళీకి ఇరువైపులా మహాలక్ష్మి, సరస్వతి దేవి, మహావిష్ణువు శంక చక్రాలతో రంగవల్లులతో ఎంతో సృజనాత్మకతతో వేశారు. మహాగణపతి యాగం నవగ్రహ శాంతి రుద్రహోమాలను నిర్వహించారు. 108 కళశాలతో అమ్మవారి ఉత్స వ విగ్రహాలను పూజలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో ప్రాంగణమంతా ఆధ్యాత్మికత సంతరించుకుంది. పూర్ణాహుతి అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## సినీ స్వర్ణోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట

కదిరి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

నందమూరి బాలకృష్ణ సినిమా కెరి యర్‌కు 50 సంవత్స రాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం కదిరి పట్టణంలో సినీ స్వర్ణోత్స వాన్ని బాల కృష్ణ అభిమానులు ఘనంగా నిర్వహిం చారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ఉన్న స్వర్గీయ నందమూరి తార క రామారావు విగ్రహం వద్ద అభిమా నులు, వేడుకలను నిర్వహించారు. వేడుకలకు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెం కట ప్రసాద్ హాజరై అభిమానులు ఏర్పా టు చేసిన భీరీ కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాలకృష్ణ ఇండస్ట్రీ యల్‌కి వచ్చి ఇప్పటికి టాప్ మోస్ట్ హీరోగానే ఉండటం గర్వించ దగ్గ విషయమన్నారు. ఈ తరుణంలోనే 50 సంవత్స రాల పండు గను కూడా తెలుగు రాష్ట్రాల్లో, ఆయన అభిమానులు నందమూరి కుటుంబం పెద్ద ఎత్తున నిర్వహించిందన్నారు. బాలయ్యకు సంబంధించిన సినిమాలు, ఆయన సాధించిన రికార్డులు, విజయాలు, అవార్డుల గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో నందమూరి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావంపై ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

### -ముంపు ప్రాంత ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలి - జిల్లా ఎస్‌పి వి.రత్న

పుట్టపర్తి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త



జిల్లా ఎస్‌పి వి.రత్న

తుఫాను ప్రభావం వల్ల రాబోవు రెండు రోజుల్లో సైక్లోన్ ఎఫెక్ట్ ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్య ంలో జిల్లా యంత్రాంగం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని శ్రీసత్య సాయిజిల్లా ఎస్‌పి వి.రత్న సూచించారు. ఆదివారం సాయంత్రం జిల్లా అధికారం యంత్రాంగంతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ప్రమాద నివారణకు చేపట్టాల్సిన చర్యల గురించి, జాగ్రత్తల గురించి ఎస్‌పి వివరించారు. ఎగువ కర్ణాటక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు హిందూపురం, గోరంట్ల, పుట్టపర్తి, కేశాపురం, వెల్దుర్తి, ధర్మవరం, ధర్మవరం- వెల్దుర్తి ప్రాంతాల్లో వంగపేరు సమీప ప్రజలు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వర్షాలు తీవ్రంగా ఉన్నందున నానిన పాత మిద్దెలలో ఉండే కుటుంబాల వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని, చెరువులు, కాలువలు, నదులు, కొండ దిగువ కాలువల దగ్గర నీరు ఉధృతం ప్రవహించే ప్రమాదం ఉండడంతో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలన్నారు. నదులు, చెరువులు, కాలువలు ఉధృతం ప్రవహించే అవకాశం ఉండడంతో ప్రజలు అటువైపు వెళ్ళకుండా పోలీసు బందో బస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతిపోలీస్ స్టేషన్ ఎస్ఐలు ఫీల్డ్ విజిట్ చేసి ప్రమాద ప్రదేశాలను ముందస్తుగా గుర్తించి భద్రతా చర్యలు తీసుకోవాలని, రెవెన్యూ శాఖ సమన్వయంతో ప్రజలకు ఏ విధంగానైనా సరే ఏ రమైక భద్రతా చర్యలైనా సరే అన్నివిధా పోలీసుల నుండి సహకారం అందించాలన్నారు. ముంపు గ్రామాల్లో దండోర వేయించి ప్రజలకు ముందస్తు సమాచారం అందించాలన్నారు. ముందస్తు సమాచారం సేకరించి, అందుకు తగ్గట్టు ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తూ సిబ్బ ందికి ఎప్పటికప్పుడు బ్రీఫింగ్ చేస్తూ మానిటరింగ్ చేసుకుంటూ అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో 100కు ఫోన్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు మొక్కల నాటే కార్యక్రమం

అమడగూరు, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకుని మండలంలోని మహమ్మదాబాద్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు జనసేన పార్టీ సీనియర్ నాయకులు పసుపులేటి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంధ సంస్థల వారు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

04ATP01_04ATP01.qxd 01-09-2024 PM 10:45 Page 1



# జిల్లా స్థాయి గురుపూజోత్సవానికి మూడు రోజులే గడువు...!

## ఏర్పాట్లకు రూ.లక్ష రుపాయిలు విడుదల - నిర్వహణ ఏర్పాట్లుకు కమిటీలు ఏర్పాటు చేయని వైనం
## నేటికీ ఎంపిక కాని సభావేదిక - ఇది అనంతపురం జిల్లా విద్యాశాఖ తీరు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

విధి నిర్వహణలో మంచి పనితీరు కనబరిచిన ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి జిల్లా స్థాయి గురుపూజోత్స వం వేడుకల్లో ఘనంగా సన్మానించనున్నారు. అలాంటి వేడుకల నిర్వహణకు ప్రభుత్వం రూ.లక్ష రుపాయిలను ముందుగానే విడుదల చేసినప్పటికీ నేటికీ ఏర్పాటు పూర్తి కాకపోవడం జిల్లా విద్యాశాఖ నిర్లక్ష్యానికి నిదర్శనం. .ప్రతి ఏడాది సెప్టెంబర్ 5వ తేదీ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టిన రోజు సందర్భంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్స వం వేడుకలు నిర్వహిస్తున్నారు. అందుకు ప్రభుత్వం జిల్లాల వారీగా నిధులు కూడా విడుదల చేస్తుంది. అందులో భాగంగా ఈ ఏడాది కూడా జిల్లా స్థాయిలో జరిగే గురుపూ జోత్స వం వేడుకలకు గత వారంలోనే ప్రభుత్వం రూ.లక్ష రుపాయిలను మంజూరు చేసింది. కార్యక్రమం నిర్వహణకు ఆర్గనైజింగ్ కమిటీ, సభావేదిక ఏర్పాట్లు కమిటి, ప్రోటోకాల్ ప్రకారంగా ప్రజా ప్రతినిధులను ఆహ్వానించే కమిటీ. .ప్రెస్ ఆహ్వాన కమిటీ, సభావేదిక మెయింటినెన్స్ కమిటీ ఇలా ఐదు కమిటీలను ఐదు రోజుల ముందే ఏర్పాటు చేస్తూ జిల్లా విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేయాల్సి వుంది. కానీ గురుపూజోత్స వం వేడుకలకు మరో మూడు రోజులు మాత్రమే సమయం వుంది. కానీ ఇంత వరకు కమిటీలు ఏర్పాటు చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారిణి ఉత్తర్వులు జారీ చేయకపోవడం గమనార్హం. కమిటీ ఉత్తర్వులు ఐదు రోజులు ముందుగానే ఇస్తే ఆయా కమిటీ సభ్యులు వారికి అప్పగించిన పనుల్లో నిమగ్నమవుతారు. కానీ ఇంత వరకు జిల్లా విద్యాశాఖ అధికారిణి కమిటీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయక పోవడంపై పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అసంతృప్తి వ్యక్తం చేస్తు న్నారు. వేడుకలు జరిగే ఒకటి, రెండు రోజులు ముందు కమిటీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇస్తే అప్పుడు త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికా రులు ఒత్తిడి చేయడం వలన ఏదైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ఉపాధ్యాయ సంఘాల నాయకులు జిల్లా విద్యాశాఖను ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సభావేదిక చాలా కీలకమై నది. అలాంటి కీలకమైన సభావేదికను ఇంత వరకు ఎంపిక చేయకపోవడం విశేషం..


డా.సర్వేపల్లి రాధాకృష్ణన్

**అవార్డులపై స్పష్టత కరువు :** జిల్లా స్థాయిలో 65 ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు మాత్రమే ఇవ్వాలని విద్యాశాఖ కమీషనర్ ఆదేశాలు జారీ చేశారు. అవార్డుల కోసం దరఖాస్తుల గడువు ముగిసి ంది. అయితే ఈ అవార్డులకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఏ కెటగిరి నుంచి ఎన్ని వచ్చాయి అన్నది జిల్లా విద్యాశాఖ అధికారికంగా ప్రకటించకపోవడం గమనార్హం. అవార్డుల కోసం దరఖాస్తులు ఎన్ని వచ్చాయో అన్నది స్పష్టంగా చెప్పాలని ఇటీవల ఉపాధ్యాయ సంఘాలతో నిర్వహించిన సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారిణిని పలువురు నాయకులు ప్రశ్నించారు. అయినా కూడా నేటికీ అవార్డుల వివరాలను అధికారికంగా ప్రకటించకపోడాన్ని తప్పు బడుతు న్నారు. ఈ విషయంపై వివరణ అడిగేందుకు వార్త విలేఖరి జిల్లా విద్యాశాఖ అధికారిణికి ఫోన్ చేయగా ఆమె స్పందించలేదు.

# .సైదాంతిక ఆలోచనలతోనే జన విజ్ఞాన వేదిక అభివృద్ధి

## - మాజీ ఎమ్మెల్సీ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

.సైదాంతిక పరమైన ఆలోచన, శాస్త్రీయ విజ్ఞానంతోనే జన విజ్ఞాన వేదిక అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్సీ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డా.ఎం.గేయానంద్ తెలియజేశారు. జన విజ్ఞాన వేదిక జిల్లా వార్షిక మహాసభ ఆదివారం నగరంలోని ఒకేషనల్ జూనియర్ కాలేజీలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్రచార సంబంధమైన కార్యక్రమాలు చేయడం ద్వారా జన విజ్ఞాన వేదిక అభివృద్ధి చెందినట్లు కాదని, ప్రజలను శాస్త్రీ విజ్ఞానం వైపు మరల్చినప్పుడే నిజమైన అభివృద్ధి అని ఆయన అన్నారు. దేశంలో జరుగుతున్న అభివృద్ధి వెనుక శాస్త్రీయ విజ్ఞానము, శాస్త్రీయ ఆలోచన దాగి ఉందని దీన్ని ప్రజల్లోకి తీసుకుపోయే విషయంలో మాత్రం ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని, దీని వల్ల ప్రజల్లో శాస్త్రీయ భావాలు ఇంకా నెలకొని ఉన్నాయని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు గడుస్తున్నా మూఢాచారాలకు అడ్డుకునే సరైన చట్టాలు లేకపోవడం వల్ల కొంత మంది తమకు తాము దైవాంశ సంభూతులుగా ప్రకటించుకొని అమాయకులైన ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. అందుకు మూఢాచారాలకు వ్యతిరేకంగా చట్టాలు తీసుకురావాలని ఆయన ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. జిల్లా ప్లీనం సందర్భంగా గతంలో చేసిన కార్యక్రమాలను సమీక్షించుకొని భవిష్యత్ కర్తవ్యాలను నిర్ణయించుకోవడం జరిగిందని జిల్లా అధ్యక్ష, కార్య దర్శిలు వెంకటరామిరెడ్డి, లక్ష్మినారాయణ తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర నాయకులు రంగన్న, సాకే భాస్కర్, జిల్లా నాయకులు డా.పి.ప్రసూన, గాంగే నాయక్, వీరరాజు, రామిరెడ్డి, చిత్తప్ప, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డా.ఎం.గేయానంద్

# ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ ప్రైవేటీకరణ విధానాన్ని తక్షణమే ఆపాలి

## - ఎఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి ఎ.మల్లికార్జున

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ఏపి ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆదివారం స్థానిక టవర్‌క్లాక్ వద్ద అనంతపురం ఆటో డ్రైవర్స్ యూనియన్ నగర కార్యదర్శి కృష్ణనాయక్ అధ్యక్ష తన నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి మల్లికార్జున అనంతపురం ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు హాజరై మాట్లాడుతూ.. వాహన యజమానులు వాహనము ఫిట్నెస్ కోసం రవాణా శాఖకు వెళ్లి ఫిట్‌నెస్ పొందేవారు. ప్రస్తు తం కేంద్ర ప్రభుత్వం ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయుట ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పిందని దీనిని ఎఐటియుసిగా తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పడం వల్ల వాహన యజమానులకు తీవ్ర నష్టం కలిగే పరిస్థితులు వస్తాయన్నారు.

ఆటో మేటెడ్ ఫిట్‌నెస్ సర్వీస్ సెంటర్లలో 13 రకాల టెస్టులు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఇప్పటికే ఆటోమేటెడ్ డ్రైవింగ్ లైసెన్స్ ట్రాక్ ఏర్పాటు చేసే 75 శాతం ఫెయిల్ అవుతారన్నారు. కావునప్ర భుత్వం పునరాలోచన చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధి కారంలో కి వస్తే పైన్లను పెంచుతూ విడుదల చేసిన జీవో నెంబర్ 21ని రద్దు చేస్తామ ని హామీ ఇచ్చిందన్నారు. తక్షణమే అమలు చేయాలన్నారు. డ్రైవర్ల సాధికార సంస్థ ఏర్పాటు చేసి ఆర్థిక సాయం 10,000 రూపాయలు అందజే స్తామ న్నారు. వాటిపైన దృష్టి సారించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఫ్రీ బస్సుఓ వదలడం వల్ల రవాణా రంగంలో పని చేస్తున్న ఆటో ట్యాక్సీ మోటర్ క్యాబ్ డ్రైవర్లు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. మా డిమాండ్స్ గురించి ప్రభుత్వం ఆలో చన చేసే తగు నిర్ణయాలు తీసుకోవాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా డ్రైవర్లను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరిం చా రు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు సురేష్ బాబు, శ్రీని వాసులు నరసింహులు, గోవిందు, బాషా, భ్యాగ్య లక్ష్మి, అస్మత్ అమిద ఆచారి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఎఐయుటిసి నాయకులు

# భావితరానికి పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలవాలి

## - గురు కృతజ్ఞాతా మహోత్సవంలో విశ్రాంత ఉపాధ్యాయులు

పామిడి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త

భావితరానికి పూర్వ విద్యార్థులు ఆదర్శంగా నిలువాలని విశ్రాంత ఉపాధ్యాయులు హితబోధ చేశారు. స్థానిక టిసి ఉన్నత పాఠశాలలో ఆదివారం జరిగిన గురు కృతాజ్ఞతా మహోత్స వాన్ని (పూర్వ విద్యార్థుల అపూర్వ సంగమం) 1980-81 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులంతా ఉన్నతమైన స్థానంలో ఉండటం అభినందించదగ్గ విషయమని వారంతా భావి తరనాకి ఆదర్శంగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను చేపడుతూ దేశాభివృద్ధికి పాటుపడాల్సి న అవసరం ఎంతైనా వుందన్నారు. దాదాపు 44 ఏళ్ళ అనంతరం ఎక్కడెక్కడో స్థిరపడ్డ వారంతా ఒకేచోట కలువటం గురువులను గుర్తుంచుకుని మమ్మల్ని ఇలాంటి అహ్లాదకర వాతావరణంలో సన్మానించటం జీవితంలో మరువలేనిదని తమకెంతగానో సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రపంచాన్ని శాసించ గలిగిన ఆయుదం చదువు ఒక్కటేనని అటువంటి లక్ష్యం నెరవేరాలంటే విద్యకు ఉన్న విలువ గురించి ప్రతిఒక్కరిలో అవగాహణ తీసుకురావాలని తెలిపారు. ఇంతటి మహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పూర్వ విద్యార్థులు గౌరి, గుజ్జర శ్రీనివాసులు, పద్మావతి, వీరేష్, రాజశేఖర్‌గౌడ్, చాంద్‌బాషాలను విశ్రాంత ఉపాధ్యాయులు అభిన ందించారు. ప్రభుత్వ పాఠశా లల్లో విద్యన భ్యశించి తామంతా ఉన్నత స్థితిలో ఉన్నామని ఇప్పు డున్న పరిస్థితుల్లో విలువలు మంట గలిసిపోయి చదువుకు ంటు న్నాము..అని కాకుండా చదువుకొంటున్నామన్న పరిస్థితి దాపురించిందని పూర్వ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. జీవితంలో పది మందిని బాధపెట్టి ఎదగటం గొప్ప కాదని.. పది మంది బాధను తీర్చి ఎదగటమే గొప్పంటూ అలనాడు గురువులు బోదించిన నీతి సూక్తులను ఆదర్శంగా తీసుకుని వివిద రంగాల్లో స్థిరపడిన మాతో పాటు తోటి మిత్రులంతా ముందుకు సాగుతున్నామని వివరించారు. పూర్వ విద్యా ర్థులంతా తమ కుటుంబ సభ్యులతో పెద్దఎత్తున పూర్వ విద్యా ర్థుల అపూర్వ సంగమం కార్యక్రమానికి హాజరు కావటంతో టిసి ఉన్నత పాఠశాలలో పండుగ వాతవరణాన్ని తలపించింది. ఈకార్యాక్రమాలో వివిద ప్రాంతాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


గురువులతో పూర్వ విద్యార్థులు.

# అభివృద్ధి వైపుగా గుమ్మనూరు ఈశ్వర్, ఆర్.ఆర్.రమేష్ అడుగులు

## - ప్రజాభ్యున్నతే వారి లక్ష్యం.. టిడిపి నాయకులు
## - ఆర్.ఆర్.రమేష్ సొంత నిధులతో దేవరపల్లి-అనుంపల్లి రహదారి జంగిల్ క్లియరెన్స్ పనులు

పామిడి, సెప్టెంబర్ 01 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధిలో పామిడి మండల రూపురేఖలను మార్చే దిశగా అడుగులు వేస్తున్నారని టిడిపి నాయకులు దేవదాసు, నాగేష్, వెంకటరాముడు, రామాంజనేయులు, శేఖర్, పురు షోత్తం, అర్జున్ పేర్కొన్నారు. గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు పామిడి టిడిపి ఇన్‌చార్జ్ గుమ మ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పార్టీ నేత ఆర్.ఆర్.రమేష్ తన సొంత నిధులను వెచ్చించి చేయిస్తున్న మండల పరిధిలోని దేవరపల్లి-అనుంపల్లి గ్రామాల మధ్యనున్న రహదారి జంగిల్ క్లియరెన్స్ పనులను ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాసంక్షేమం అభివృద్దే ఆర్.ఆర్.రమేష్ లక్ష్యం అని తెలిపారు. అభివృద్ధిలో పామిడి మండలాన్ని అగ్రగామిగా నిలిపేందుకు గుమ్మ నూరు ఈశ్వర్, ఆర్.ఆర్.రమేష్‌లు కృషి చేస్తున్నారని అందుకు నిదర్శనం ఆర్.ఆర్.రమేష్ దేవరపల్లి-అనుంపల్లి రహదారి జంగిల్ క్లియరెన్స్ పనులను చేయిస్తుండటమే అన్నారు. రహదారికి ఇరువైపులా కం పచెట్లు ఏపుగా పెరిగి ప్రమాదా నికి నిలయంగా మారుతుండటం కారణంగా రాకపోకలు సాగించటానికి మేమంతా ఇబ్బ ందులు ఎదుర్కొంటున్నామని అందువల్ల కంపచెట్లను తొలగి ంచి సమస్యను పరిష్క రించా లని అడిగిన వెంటనే ఆర్.ఆర్. రమేష తన సొంత నిధులను వెచ్చించి జేసిబితో కంపచెట్ల తొలగించే పనులను చేయిస్తుం డటం శుభపరిణామం అని గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.


దేవరపల్లి-అనుంపల్లి రహదారి జంగిల్ క్లియరెన్స్‌పనులను ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

# ఓపిఎస్‌కు మరో ప్రత్యామ్నాయం లేదు

## - వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి : ఎస్‌టియు నేతలు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

రాష్ట్రంలోని నిరుద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని వెంటనే ఓపిఎస్ అమలు చేయాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎన్.రమణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన యుపిఎస్ పథకం వల్ల ఉపాధ్యాయులకు కొత్తగా వచ్చే ప్రయోజనం ఏమీలేదని, దీనిని రాష్ట్రాలు కూడా అమలు చేసుకోవచ్చని తెలప డం సమంజసంగా లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ స్థానంలో జిపిఎస్ అమలుకు గెజిట్ విడుదల చేసిన నేపథ్యంలో ఉపాధ్యాయుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో జిపిఎస్ గెజిట్ నిలుపుదల చేసిందని తెలిపారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న యుపిఎస్‌కి జిపిఎస్‌కి పెద్ద తేడా ఏమీ లేదని, దీనిని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలలో అమలు చేయాలని చూడడాన్ని రాష్ట్రోపాధ్యాయ సంఘం ఎస్టఇయు అనంతపురం జిల్లా పక్షాన తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు ఎన్.రమణా రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర ్శి ఎస్.రామాంజినేయులు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.సూర్యుడు, రాష్ట్రకౌన్సి లర్లు, కృష్ణమోహన్, మున్సి పల్ ఉపా ధ్యాయుల రాష్ట్ర కన్వీనర్ బి.ఫణి భూషణ్, జిల్లా నాయ కులు మాజీ జిల్లా అధ్యక్షులు గోవిందు, వి.రాజశేఖర్, బాల్జీనా యక్, డేనియల్, రామకృష్ణ, మల్లికార్జున, మురళీకృష్ణ, సురేష కుమార్, నరసింహులు, నారా యణస్వామి, సంజప, వేణుగోపాల్, రాజన్న జయరాజ్, కిరణ్ కిషోర్, శ్రీనివాసులు, గంగాధర్, నాగేంద్ర, చంద్రశేఖర్, రామాం జినేయులు, ప్రసాద్, శ్రీనివాసులు, నరసిం హారెడ్డి, నరసింహారెడ్డి, పరమేష్‌రెడ్డి, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్‌టియు నేతలు

# ఓపిఎస్‌ను అమలు చేయాలి

## - ఉద్యోగ, ఉపాధ్యాయులకు సెప్టెంబర్ 1వ తేది బ్లాక్‌డే

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

రాష్ట్రంలో నూతన పెన్షన్ విధానంను అమలు చేసిన సెప్టెంబర్ 1ను బ్లాక్ డేగాపరిగణిస్తూ ఎపిసిపిఎస్‌ఈఏ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో నిరసన కార్యక్రమం నిర్వహిం చారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, వై.రామన్న మాట్లాడుతూ.. ప్రభుత్వంలు మారిన ప్రతిసారి కొత్త పెన్షన్ విధానములు అమలు చేయడం దారుణమన్నారు. గత ప్రభుత్వం సిపిఎస్ రద్దు చేస్తామని మోసపూరిత హామీ ఇచ్చి గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు సిపిఎస్ ఉద్యోగుల బాధలు గుర్తించి ఫ్యామిలీ పెన్షన్ గ్రాట్యూటీ మంజూరు చేసి, చనిపోయిన సిపిఎస్ ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించారన్నారు. అదే మాదిరిగా రాష్ట్రంలో సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ లాంటి ఉపయోగం లేని పెన్షన్ పథకాలకు బదులుగా ఉద్యోగులకు పాత పెన్షన్ విధానంను అమలు చేయాలని కోరుతూ ఎన్‌టిఆర్ విగ్రహం దగ్గర నిరసన చేస్తూ వినతి పత్రం ఇవ్వడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు భాగ్యరాజ్, గోపాల్‌నాయక్, నాగేంద్ర, చంద్రశేఖర్, గోపాలప్ప, పవన్, సివి రాజేష్, నారాయణస్వామి, ఓబన్న తదితరులు పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

# సమగ్ర పంటల భీమాను అమలు చేయాలి

## - ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.చిన్నప్ప యాదవ్

శింగనమల, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

సమగ్ర పంటల భీమా పథకాన్ని అమలు చేసి అన్ని పంటలకు యూనిట్‌గా భృమా వర్తింప చేయాలని భీమా రుసువు ప్రభుత్వాలే భరించాలని, ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.చిన్నప్ప యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం రైతాంగ కోరికల దినం సందర్భంగా మండల పరిధిలోని నాయినపల్లి క్రాస్‌లో ఏపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బి.చిన్న ప్ప యాదవ్ మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని, అధికారంలోకి రాకముందు రైతే రాజు, రైతు లేనిదే రాజ్యం లేదని, గొప్ప గొప్ప మాటలు చెప్పడం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాటలన్నీ నీటి మూటలుగా మారుతున్నాయని విమర్శి ంచారు. రైతులు ప్రతియేటా అతివృష్టి, అనావృష్టితో అప్పుల ఊబిలోకి కూరుకుపోయి, ఆత్మహత్యల వైపు మర్లుతున్నారని, ప్రతి సంవత్స రం సాగు విస్తీర్ణం తగ్గిపోతోందన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు రైతాంగ సమస్యలపై పూర్తిగా దృష్టి పెట్టి రైతు సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి.శివారెడ్డి, నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, జిల్లా నాయకులు లలితమ్మ, వెంకటరెడ్డి, నేసే మధు, చంద్రశేఖర్, రామాంజి నేయులు, ఓబుళపతి, కుళ్లాయప్ప, అరటివేముల కుళ్లాయప్ప, రామసు బ్బారెడ్డి, నాగభయన్న, భాషా, శ్రీదేవి, రామాంజినేయులు, బాలరెడ్డి, రామలక్ష్మమ్మ, తాతయ్య, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.


రైతు సంఘం జండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# జనజీవన భంగానికి ప్రభుత్వ పాలన విధానాలే కారణం..

## - ఆకాశాన్ని అంటుతున్న ధరలకు వ్యతిరేకంగా 6న సిపిఐ ఆందోళన

అనంతపురం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త బ్యూరో

భారతదేశంలో సామాన్యుడు జీవించలేని విధంగా బిజెపి పాలనలో జన జీవనం ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పేర్కొన్నారు. ఆదివారం సిపిఐ కార్యాలయంలో జిల్లా సహాయ కార్యదర్శి పి.నారాయణస్వామితో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పేద ప్రజలకు అన్యాయం చేస్తుందని మధ్య తరగతి ప్రజలు ఏమి కొనేటట్లు బిజెపి పాలన లేదన్నారు. పెరిగిన నిత్యావసర సరుకులకు వ్యతిరేకంగా, గుత్త పెట్టుబడిదారులకు అనుకూలంగా పాలన సాగిస్తున్నందుకు నిరసనగా ఈ నెల 6న దేశ వ్యాప్తంగా ఆందోళనలో భాగంగా జిల్లాలోని తహశీల్దారు, ఆర్‌డిఓ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సిపిఐ వాటి అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో వేలాది జన సమీకరణతో ధర్నాలు చేపడుతున్నట్లు వారు తెలిపారు. దేశ వ్యాప్తంగా పేద ప్రజలు నిత్యము ఎదుర్కొంటున్న నిత్య వసర వస్తువుల ధరలు తగ్గిం చాలని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, పెట్రోల్ డీజిల్ ధర లు తగ్గించాలని తదితర వాటిపై సిపిఐ ముద్రించిన గోడ పత్రికలు విడు దల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, టి.నారాయణస్వామి, వ్యవసాయం క ఆర్మిక సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి, సిపిఐ నగర కార్యదర్శి ఎన్.శ్రీరా ములు, ఏఐవైఎఫ్ కార్యదర్శి సంతోష్‌కు మార్, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కుళ్లాయిస్వామి పాల్గొన్నారు.


పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

# సజావుగా యుపిఎస్‌సి పరీక్షలు

## - జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

యుపిఎస్‌సి నిర్వహించే నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ-11 కంబైన్డ్ డిఫెన్స్ అకాడమీ-2024 పరీక్షలు సజావుగా నిర్వహించా లని జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ ఆదేశించారు. ఆదివారం నగరంలోని జెఎన్‌టి యు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రధాన బిల్డింగ్‌లో కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ -2 పరీక్షలను, నగరంలోని కెఎస్ఎన్ ప్రభుత్వ యూజీ, పిజి కాలేజ్ ఫర్ ఉమెన్ కళాశాలలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావల్ అకాడమీ ఎగ్జామినేషన్-2, 2024 పరీక్షలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ

# డిఎస్సీ ఉచిత శిక్షణా శిభిరాన్ని సందర్శించినఎంఎల్ఏ ఎంఎస్.రాజు

మడకశిర టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా డిఎస్సీ ఎస్‌జిటి పరీక్షకు సన్నద్ధమవుతున్న అభ్యర్థుల కోసం తన సొంత నిధులతో ఉచిత శిక్షణ శిభిరాన్ని మడకశిర శాసనసభ్యులు ఎంఎస్.రాజు ఏర్పాటుచేసిన విషయం తెలిసిందే. ఆయన ఆదివారం రోజు కోచింగ్ సెంటర్‌ను సందర్శించి అభ్యర్థులతో మాట్లాడుతూ.. బోధన జరుగుతున్న తీరుపట్ల అభ్యర్థులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లాడుతూ.. శిక్షణా శిభిరం నిర్వహిస్తున్నందుకు ఎమ్మెల్యే గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంఎస్.రాజు మాట్లాడుతూ.. డిఎస్సీ పరీక్షలో మడకశిర నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో ఉద్యోగాలను సొంతం చేసుకోవాలని అదే తనకు చూపించే అసలైన కృతజ్ఞత అని అభ్యర్థులకు తెలియజేస్తూఉత్సాహపరిచారు. మాజీ కాపు కార్పోరేషన్‌డైరెక్టర్ రాయల్ మురళీ, వెంకట అనంతపురం వెంకట సాయి యాదవ్, గుండుమల కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.


మెగా డిఎస్సీ ఉచిత శిక్షణ శిభిరానికి హాజరైన విద్యార్థులతో మాట్లాడుతున ఎమ్మెల్యే రాజు

# పెన్షన్ ఉద్యోగుల హక్కు


నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరే షన్ 1938 రాష్ట్ర సంఘం పిలుపు మేరకు అనంతపురం జిల్లా శాఖ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివా సరెడ్డి, శ్రీనివాస్‌నాయక్ ఆధ్వ ర్యంలో సెప్టెంబర్ 1 తేదిన దుర్మార్గమైన సిపిఎస్ అమలు విద్రోహ దినంగా పాటించి నగరంలో టవర్‌క్లాక్ దగ్గర గాంధీ విగ్రహం ముందు నిరసన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా నా యకులు మాట్లాడుతూ.. సిపిఎస్ విద్రోహానికి 20 ఏళ్లు పూర్తయిందని, ప్రభుత్వాలు మారినప్పుడుల్లా మార డానికి పెన్షన్ బిక్ష కాదు, ఉద్యోగుల హక్కు అని నినదించారు. ఈ కార్యక్ర మంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.వెంకటసుబ్బయ్య, రాష్ట్ర కార్యదర్శి మహ మ్మద్ రఫిక్, జిల్లా అద్యక్ష ప్రధాన కార్యదర్శిలు శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్ నాయక్, గౌరవా ధ్యక్షులు పివి ప్రసాద్, జిల్లా పూర్వ అధ్యక్షులు రవీంద్ర, రామానాయక్, జిల్లా అదనపు కార్యదర్శి ఆంజినేయులునాయక్, జిల్లా అకాడమిక్ క మిటీ కన్వీనర్ అశోక్‌నాయక్, జిల్లా నాయకులు వజీర్ బాషా, రమేష్‌గౌడ్, రామకృష్ణ, నరసింహులు, ఫకృద్దీన్, నాగార్జున, ఆదినారాయ ణ, నాగరాజు, హుస్సేన్, రామాంజినేయులు, పార్థసారధి, షమీవుల్లా, హుస్సేన్ ఖాన్, తిరుపాల్‌నాయక్, మండల నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితం కోసం మొక్కలు నాటాలి - మూడవ పట్టణ సిఐ గోపాలుడు

అనంతపురం ఓల్డ్‌టౌన్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మూడవ పట్టణ సిఐ గోపాలుడు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక అనంతపురం రూరల్ రాజీవ్‌కాలనీలోని శిల్పారామం ఆవరణలో ఉపముఖ్యమంత్రి, పర్యావరణశాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు వనమహోత్స వం కార్యక్రమంలో ఎస్‌ఆర్ ఎడ్యుకేషన్ ఆర్ట్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, ప్రగతి పథం సంయుక్త ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిఐ గోపాలుడు, జిల్లా అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ మల్లికార్జున, ఎస్‌ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ వ్యవస్థాపకులు సుంకర రమేష్, ఆర్ట్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ ఎం.విష్ణుప్రియ, ఇంటర్‌నేషనల్ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షులు జగ్గా రఘు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజం హితం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి మొక్కలు నాటి వాటిని పరిరక్షించి ప్రకృతిని సుందరంగా మలుచుకోవడం మన బాధ్యతని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఆర్ ఎడ్యుకేషన్ కార్యదర్శి నాగశివ, ఇండియన్ రెడ్‌క్రాస్ వాలంటీర్ మహేంద్రధోని, కేంద్రీయ విద్యాలయ విద్యార్థి ఎస్.నవని, నెహ్రూ యువకేంద్రం వాలంటీర్ కురబ జయమారుతి, దివ్యతేజ, శ్రీకాంత్, ఆర్ట్స్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు తేజస్విని, అమృత, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న దృశ్యం

# భారీ వర్షాల దృష్ట్యా అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు నేడు సెలవు - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ప్రస్తుతం వున్న భారీ వర్షాలు, వరద పరిస్థితి దృష్ట్యా జిల్లాలోని అన్ని పాఠశాలలు, జూనియర్ కళాశాలలకు సెప్టెంబర్ 2వతేదీ సోమవారం సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. ఈ విషయాన్ని తక్షణమే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు గమనించాలని ప్రభుత్వ ఆదేశాల ప్రకారం సెలవు ప్రకటించాలని కలెక్టర్ తెలియచేశారు.


జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్